


## సెయింట్ థెరిస్సా సైన్స్ ఫెస్ట్ 2023 అదుర్స్

# విద్యార్థుల్లో నైపుణ్యం గుర్తించాలి

**చింతకాని, కెరటం న్యూస్**

విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని గుర్తించి విద్యార్థులను సైన్సుపట్ల అవగాహన పెంపొందించాలని చింతకాని మండల విద్యాశాఖ అధికారి శ్యాంసన్ అన్నారు. శుక్రవారం స్థానిక రామకృష్ణాపురం సెయింట్ థెరిస్సా హైస్కూల్‌లో జరిగిన సైన్స్ ఫెస్ట్ కార్యక్రమానికి ఎంఈఓ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన సైన్స్ ఫెస్ట్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రయోగాలను, పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నేటి రోజుల్లో సైన్స్ యొక్క ప్రధాన్యతను, గొప్పతనాన్ని, రోజురోజుకూ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న సరికొత్త ఆవిష్కరణలను విద్యార్థులకు తెలిసేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సంరద్భంగా ముదిగొండ, చింతకాని, రామకృష్ణాపురం, పందిళ్లపల్లి తదితర పాఠశాలల నుండి విద్యార్థులు సైన్స్ ఫెస్ట్‌కు తరలి వచ్చారు. సెయింట్ థెరిస్సా సైన్స్ ఫెస్ట్‌ను తిలకించారు.

**విద్యార్థులకు ఎంఈఓ ప్రశంసలు...**

శుక్రవారం సైన్స్ ఫెస్ట్‌ను ప్రారంభించిన అనంతరం ఎంఈఓ శ్యాంసన్ సెయింట్ థెరిస్సా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఏర్పాటుచేసిన వివిద రకాల సైన్స్ ప్రయోగాలు, ఆవిష్కరణలను ఎంఈఓ అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం చాలా కష్టపడి వివిధ రకాల ప్రయోగాలను విద్యార్థులకు పరిచయం చేయడం గొప్పవిషయమన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో ఆలోచన, ఆసక్తిని రేకెత్తించే కార్యక్రమాలు చేపట్టి సైన్స్‌ను గుర్తుచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ థెరిస్సా కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్, మోంట్‌ఫోర్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ బర్తిలోనియో, నేలకొండపల్లి ప్రిన్సిపాల్ బ్రదర్ జోసెఫ్, కారుణ్య విద్యాభవన్ ప్రిన్సిపాల్ సిస్టర్ వీణ, సుపరీయర్ సిస్టర్, ఫాదర్ జాన్, సెయింట్ థెరిస్సా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.











